యేసుక్రీస్తు అందరికి ప్రభువు ★ "Registered" VSP / 142 / 2018- 2020

RNI APTEL / 2006 / 17980

# క్రైస్తవనాడు

₹ 5

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

CHRISTAVANAADU
TELUGU FORTNIGHTLY REGD. NEWS PAPER
PUBLISHED FROM VISAKHAPATNAM

ఎడిటర్ : వై.కనకరాజు

Br Y Kanaka Raju : 7981542666 / 9346960601
Br Y L Raviraju : 9985656511 | Br Y Dhana Raju : 9866113513

CHRISTAVANAADU
Post Box No. : 2
AdarshNagar(Po)
Visakhapatnam - 530 040

Website : christavanaadu.weebly.com
christavanaadu@gmail.com | christavanadu@gmail.com
christavanaadu1@yahoo.co.in
facebook: christavanaadu

దేవుని వాక్యమే సత్యము.. సకలాశీర్వాదాలకు కారణం. ఆ వాక్యమే 'క్రైస్తవనాడు' కు ఆయుధం. అందుకు దేవునికి స్తోత్రము.

సంపుటి : 12 సంచిక : 24 2018 ఆగస్టు 1-15 పేజీలు : 8

సత్యవాక్య పోరాటంలో... 12వ, సంవత్సరం.



అనుభవం కాదు కావాల్సింది... 'జ్ఞానం' కావాలి!

- స్వామీ సుందర చైతన్య



సత్ క్రైస్తవునికి పేదరికం ఉండదు. ఏమున్నా లేకున్నా ప్రపంచంలో పరమానందంగా బ్రతికేవారు క్రైస్తవులే!


- అపొ.రంజిత్ ఓఫీర్, హైద్రాబాద్



ఎక్కడ నెగ్గాలో కాదురా.. ఎక్కడ తగ్గాలో తెలిసినవాడే గొప్పోడు.

- ఎమ్.ఎస్. నారాయణ

'అత్తారింటికి దారేది' చిత్రంలో



నిత్యారాధకుడు

ఈ ప్రజలు పెదవులతో నన్ను ఘనపరచుదురు గాని వారి హృదయము నాకు దూరముగా ఉన్నది. వారు మానవులు 'కల్పించిన పద్ధతులు' దైవోపదేశములని 'బోధించుచు' నన్ను 'వ్యర్థముగా' ఆరాధించుదురు. ★

(భవిష్యత్ ఎరిగిన దేవుని మాట ఇప్పుడు అనేకులు నెరవేరుస్తున్నారు. మీరట్టి కోవకు చెందకూడదు).

దేవుడు 'నిత్యారాధకుడు'. ఇది గమనించకే అనేకులు తమకిష్టమైన రోజు ఆరాధిస్తున్నారు. అలానే ఆరాధించుటకు పురిగొల్పుతున్నారు. మరికొందరు 40 దినాలు, రకరకాల దుస్తులు ధరిస్తూ ఆరాధిస్తుండుటా చూస్తున్నాం. అందును బట్టి నూతనంగా 2లో

# మనుషులు జన్మతో..

## 'పాపులు' కారు : విజయప్రసాద్ రెడ్డి

## 'పాపులు' : కిరణ్ పాల్






మొన్నీమధ్యే రాజమహేంద్రవరంలో ఎస్.విజయప్రసాద్ రెడ్డి, కిరణ్ పాల్‌ల మధ్య డిబేట్ జరిగింది. గత ఎన్నో... సంవత్సరాలుగా క్రైస్తవుల మధ్య నానుతున్న అంశం – 'మనుషులు పుట్టుకతో పాపులా? కారా?' అన్నది. అందుకు సంబంధించి గతంలో 'క్రైస్తవనాడు'లోనూ వివరణలొచ్చాయి. ఆ తరువాత ఆ అంశం సద్దుమణిగింది. రక్షణ టివిలో కనబడి ఇప్పుడు కనబడకుండా పోయిన గంటెల ప్రకాశ్ మళ్లీ ఈ మధ్య కాలంలో అదే అంశాన్ని లేవనెత్తి మనుషులు జన్మతో పాపులేనంటూ ఖండితంగా చెబుతూ వివాదానికి తెరతీసారు. ఆ తరువాత అదే అంశాన్ని మరికొందరు నెత్తికెత్తుకున్నారు. వారూ రక్షణ టివి ద్వారానే తమ సొంత బాణీని వినిపించారు.. వినిపిస్తున్నారన్నది ప్రస్తుతం క్రైస్తవుల్లో చర్చలు రేపేందుకు కారణమౌతుంది. తద్వారా గలిబిలి కలిగిస్తోందనీ వింటున్నాం.

మనుషులు జన్మతో పాపులా? కారా? అన్నది తేల్చేద్దాం అన్నట్లు విజయప్రసాద్ రెడ్డి, కిరణ్ పాల్ మధ్య సాగిందానాడు డిబేట్. అయితే, అంశం ఎటూ తేలకుండా పోయిందన్నది నిర్వివాదం! డిబేట్ చేసిన వక్తలు ఏ సంగతీ ఎవరూ పూర్తిగా చెప్పలేదు.. ఎదుటివారిని ఒప్పించనూ లేకపోయారన్నది దాన్ని చూసినవారిలో జరిగిన.. జరుగుతున్న చర్చల సారాంశం! ఒక దశలో మనుషులు పుట్టుకతో పాపులు కారని రెవ.కిరణ్‌పాల్ ఒప్పేసుకున్నారన్నది ఓ వర్గం వాదన! ఏదేమైనప్పటికి విజయప్రసాద్ రెడ్డి వాక్యాదారాలతో.. వాగ్ధాటితో నాటి డిబేట్‌ను ఏకపక్షం చేసేసారన్నది వినబడుతున్న సాక్ష్యం. దీనిపై రాబోవు రోజుల్లో ఎవరెలా స్పందిస్తారో, దీన్నెలా సా...గదీసుకెళ్తూ వితండవాదాలు వినిపిస్తారోనన్నది వేచి చూడాల్సిందే!



## 70 ఏండ్ల సంఘ చరిత్రలో తొలిసారి జెండా వందనం!



ఎయిర్‌పోర్ట్ బాప్టిస్ట్ చర్చ్ దశాబ్దాలుగా విశాఖలో కంచరపాలెం ప్రాంతాన ఆధ్యాత్మిక, సామాజిక సేవలందిస్తూ అలరారుతోంది. అటువంటి సంఘ ఈసారి సరికొత్త నిర్ణయం తీసుకొని.. గతంలో ఎన్నడూ జరగని రీతిన ఈ ఆగస్టు 15న జెండా వందనం చేయ సంకల్పించింది. సంఘం వెలుపల జెండాను ఎగురవేయనుంది. సంఘ సెక్రటరీ రెవ.ఎం.పి.సొలొమోన్ రాజు, పెద్దలు అందుకు ఘనమైన ఏర్పాట్లే చేస్తున్నారు. అవకాశమున్నవారందరూ వచ్చి ఈ వేడుకలో పాల్గొనాల్సిందిగా సంఘ పెద్దలు మరియు సంఘ విశ్వాసులు కోరుతున్నారు.

'జనసేన'లో చేరిన ప్రముఖ క్రైస్తవనాయకుడు, విద్యావేత్త

## ఆలీవర్ రాయి అంతరంగం!



ఆగస్టు ప్రత్యేక 'క్రైస్తవనాడు' లో

## స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా పరిశుద్ధ గ్రంథంలో గల లేఖనాలను ఉటంకిస్తూ రెవ.వి.కుమార్ దాస్



ప్రత్యేక రచన 'పంద్రాగస్టు' లోపలి పేజీలో అందిస్తున్నాం. చదవండి.. మీ అభిప్రాయాలను తెలపండి.




లోకోక్తి : ❖ దొంగలు కూడా దోచుకెళ్లడానికి చేతకాని సంపద నీలోని విద్య మాత్రమే

## ప్లేటు ఫిరాయించిన పగడాల?!



మనుషులు పుట్టుకతోనే పాపులు అన్న అంశాన్ని నెత్తికెత్తుకొని రక్షణ టివిలో ఈ మధ్యకాలంలో కనబడుతున్న వ్యక్తి ప్రవీణ్ పగడాల. ఈమధ్యే మనుషులు పుట్టుకతో పాపులు అనకుండా 'మూలపాపం' ఉంది అంటూ సరికొత్త వాదన లేవదీసారు. ఈ విషయంలో అతి తక్కువ సమయంలోనే రెండు రకాలుగా చెప్పడంవల్ల ప్రవీణ్ పగడాల ప్లేటు ఫిరాయించారా? లేక లేఖనం అర్థమై మనుషులు పుట్టుకతో పాపులు కారన్నది ఒప్పుకోడానికి ఆయనకి 'ఇగో' అడ్డొస్తుందేమో అన్నదాన్నిపై రకరకాల చర్చలు క్రైస్తవుల్లో ఊపందుకున్నాయి. (తదుపరి 'క్రైస్తవనాడు'ల్లో ఆ యా వివరాలు)

# నిత్యారాధకుడు

(మొదటి పేజీ తరువాయి)

దేవుని యొద్దకు వచ్చే 'విశ్వాసులు' గలిబిలికి లోనౌతున్నారు. దేవుని ఇలానే ఆరాధించాలంటూ ఎవరికి తోచినట్లు వారు ప్రకటిస్తున్నారు. తమ తమ ఆధిక్యతలను నిలబెట్టుకొనేందుకు తెగ తాపత్రయ పడుటా చూస్తుంటాం. సత్యమని పరిశుద్ధ గ్రంథం బయల్పరచిన 'వాక్యము' ఏం చెబుతుందో గమనించి ఆచరించు వారే కొదువగానున్నారు. అందెట్టి సందేహము లేదు. **ఎల్లప్పుడును ప్రభువునందు ఆనందించుడి, మరలా చెప్పుదును, ఆనందించుడి.** ★

ఒకడు ఈ సంవత్సరము ప్రభువు సంవత్సరమంటాడు. మరొకడు ఈ దినమే ప్రభువుదంటాడు. ఇంకొకడు 40 రోజుల ఉపవాసములు, ఆరాధనలు అంటాడు. లేకుంటే దేవుని సన్నిధిలో నీవు లేవంటాడు.ఇలా ఒక్కొక్కడు ఒక్కో విధంగా 'వారికి నచ్చేట్లు' విశ్వాసులకు బోధించేస్తుంటారు. అట్టివారు 'దేవుని ఇష్టాన్ని' తమ జీవితాల్లో ఎప్పటికి నెరవేర్చలేరని ఘంటాపథంగా చెప్పగలను. ఎందుకంటే వారంతా మూసబోధకులు. మనుష్యులు కల్పించిన ఆచారములను అభ్యసించెడి వారు. క్రైస్తవనాడు పాఠకులు అలా ఉండరాదన్నదే మా కోరిక. అట్టి వారందరూ దుర్బోధకులే సుమా! వారు చెప్పినట్లు ఒక దినమో, ఒక సంవత్సరమో లేక కొన్ని దినాలో దేవుని ఆరాధించాలని వారికెవరు చెప్పారు? మునుపటి తరం మనుష్యులే గదా! పరిశుద్ధ గ్రంథంలో దేవుడెక్కడా అలా చెప్పలేదు. ఎల్లప్పుడు ఆనందించమన్న వాక్యం పైన మీరు చదివారు. మూసబోధకులు యేసు, మోషేలు 40 దినాలు దేవునితో ఉన్నారుగదా అనొచ్చు. యేసు దేవుని ఆత్మవలన అపవాదితో శోధించబడుటకెళ్లారు.

### మరి వీరూ అలాగే వెళ్తున్నారా?

మోషే దేవుని ఆజ్ఞలు తెచ్చేందుకు వెళ్లాడు. మరి వీరేం తెస్తారు? ఆలోచించాలి.

మీ గురించి మీ పిల్లల గురించి ఏడువుడి అని యేసు చెబితే కాదు కాదు మేము నీ గురించే ఏడుస్తామంటూ బయల్దేరజేస్తున్నారు విశ్వాసులను. అట్టి వారిని పొగడేందుకు కొందరు భజన పరులు వారి చెంత ఉంటారు. అట్టి వారెవ్వరికీ పరిశుద్ధ గ్రంథంలో గల దేవుని ఉద్దేశమేంటో తెల్సుకోవాల్సిన అవసరంలేదు. ఆ అవసరమే వారికుంటే దేవుడు నిత్యమూ ఆరాధింపతగిన వారని విశ్వాసులకు తెలియజేసేవారు. తద్వారా క్రైస్తవులందరూ పరిశుద్ధ గ్రంథం ద్వారా దేవున్ని దినదినం ఎరుగుతూ నిత్యమూ ఆరాధించేవారే. నిత్యము దేవుని ఆరాధించువారు కొందరేనన్నది ఎవరికి వారే ఆలోచించుకుంటే సుళువుగానే తెలుస్తుంది. దేవుని ఆరాధించు విధానాన్ని ప్రభువైన యేసుక్రీస్తు ఇలా తెలిపారు.. ఆత్మతోను, సత్యము(వాక్యము)తోను దేవుని ఆరాధింపవలెనన్నారు. ఇప్పుడు చెప్పండి, దేవునిని మీ ఆత్మతో ఆరాధించుటకు సమయాన్ని, సందర్భాన్ని నిర్ణయించుకొనే అధికారం మీకెవరిచ్చారు? మీ అవసరాలకైతే సమయం సందర్భాల్లేకుండా అన్ని తీర్చమని అడుగుట లేదా? ఆలోచించాలి.

మీకో న్యాయం, దేవునికో న్యాయమా? ఆయన మీ అక్కరలు మీ కిష్టమైనప్పుడల్లా విని తీర్చాలా? అలాగే మీ కిష్టమైనట్లే మీకు నచ్చినప్పుడే ఆయనను ఆరాధిస్తారా? అప్పుడు, ఇప్పుడు, ఎల్లప్పుడూ మీ ఇష్టమేనా? మీ విషయంలోనూ మీ ఇష్టమే, దేవుని విషయంలోనూ మీ ఇష్టమేనా! ఇదేం న్యాయం? తండ్రియైన దేవున్ని మన ప్రభువైన యేసు ఆరాధించని, ప్రకటించని సమయాన్ని సువార్తల్లో మనం చూడగలమా? చూడలేము! ఆయనకు దేవుడిచ్చిన సమయం అతి తక్కువ సంవత్సరాలు, కానీ మనలో అనేకులకు దేవుడిచ్చిన సమయంలో ఇప్పటికే ఎన్ని సంవత్సరాలు గడిచుంటాయి? ఆలోచించాలి! వారు ఇంకెప్పుడు ప్రకటిస్తారు! ప్రకటించాలంటే ముందుగా ఆయనను ఎరగాలి. అలా ఎరగాలంటే పరిశుద్ధ గ్రంథం చదివి గ్రహించాలి. తామెరుగని వానిని ఎవరూ ప్రకటించలేరు. అలాగే తామెరుగని వారిని అవసరాలు తీర్చమంటూ అడుగుతున్న ప్రతివారు ముష్టివారు కాదంటారా? ఎందుకంటే మన ఇంటిముందు నిలబడి 'అడుక్కొనే' వారికి మనమెవరమో తెలియాల్సిన అవసరం లేదు. అదే 'అడిగి తీసుకోవాలంటే' మనమెవరమో తెలియలి. 'అడుక్కోవడానికి' 'అడిగితీసు కోవడానికి' గల వ్యత్యాసాన్ని గుర్తించండి. ఇందులో మీరేకోవకు చెందుతారో పరీక్షించుకోవాలి. మనమెరిగిన వారియొద్దే మనమేదైనా అడిగి తీసుకోగలం. అలాగే వారూ మన యొద్ద తమకు కావల్సిన వాటిని అడిగి తీసుకోగలరు. ఇలా ఒకరి సమృద్ధి మరియొకరికి ఉపయోగపడుతుంది. అలా ఉపయోగపడుట లేఖన నెరవేర్పని కొరింథీయులకు వ్రాసిన రెండవ పత్రికలో చూడగలం.

దేవుని అడిగే అర్హత కలిగి అడిగేవారికి ఏకొదువా ఉండదు. లోకంలో ధనమున్నా, లేకున్నా సమాధానముతో జీవిస్తారు. అందుకు కారకుడు సమాధానానికి అధిపతియైన యేసుక్రీస్తేనని గ్రహించాలి. దేవుడెవరో, ఆయన సంకల్పమేంటో, అదెలా నెరవేర్చుకున్నారో, అందుకు ఆయనేం చేసారో.. తద్వారా సమస్త జనులకు కలిగిన మేలు ఏంటో ఎరుగని వారు దేవుని గూర్చి ఎలా ప్రకటించగలరు. ప్రకటించుటకు అవసరమయ్యే వాటిని గూర్చి దేవుని ఎలా అడుగగలరు? ఆలోచించాలి! క్రైస్తవులమైన మనకో మహద్భాగ్యముంది.. అదే పరిశుద్ధ గ్రంథం! పరిశుద్ధ గ్రంథంలోగల దేవుని చిత్తాన్ని గ్రహిస్తుంటే ఆయనను ఆరాధించక ఉండలేం. కాబట్టి నిత్యము ఆరాధించగలం. తద్వారా మన పిల్లలకూ అదే అలవాటవుతుంది. అందువల్ల కుటుంబం ఆశీర్వదించబడుతుంది. అనేకులకు ఆశీర్వాదకరంగా మారుతుంది. దేవుడట్టి విధంగానే ప్రతి కుటుంబమూ ఉండాలని

ఆశిస్తున్నారని పరిశుద్ధ గ్రంథం చెబుతుంది. కుటుంబములు దేవుని చిత్తానుసారంగా కలుగజేయబడినవి. ఆ కుటుంబములో మనమో భాగమవుట ఆయన సంకల్పం. అందునుబట్టి మనము 'దేవునికి స్తోత్రము' చెల్లింపబద్ధులం. మనం కుటుంబంతో సహా దేవుని నిత్యము ఆరాధిస్తే ఆయనచే నిర్మించబడిన మన శరీరము ఆయన చిత్తప్రకారము పాడవకుండా చూచుకొనుట ఆయనకు తగును. ఈ విషయాన్ని పరిశుద్ధ గ్రంథంను కలిగిన వారే ఎరుగకుంటే ఇక ఇతరులకెవరు చెప్తారు?! మనం కట్టిన నిర్మాణాలనే పాడవకుండా ఎప్పటికప్పుడు మనం పర్యవేక్షిస్తుండగా.. మరి ఘనమైన, ఆయన నిర్మాణాలమైన మనల్ని ఆయన పరిరక్షించడా? అది దేవునికి అల్ప విషయము. అది ఆయన ప్రణాళికలో ఓ భాగమే సుమా! కాబట్టి సర్వలోకులకు తండ్రియైన దేవుడు, మన ప్రభువైన యేసుక్రీస్తు నిత్యారాధకులే సుమా! అట్టి దేవున్ని పరిశుద్ధ గ్రంథంలో వ్రాయబడిన వాటిని చదివి గ్రహించాలి. దాన్ని బట్టి మాత్రమే మనము నిత్యమూ ఆరాధించాలి. అలా కాకుండా మీకు నచ్చినట్లుగాని, మిమ్మల్ని నడిపే నాయకుల ఇష్టప్రకారం గాని ఆరాధించుట తగదు. అట్టివారు దేవునికిష్టులుకారు. ఎప్పటికీ కాలేరు. ఎందుకంటే అట్టివారి ఆరాధన వ్యర్థమంటోంది పరిశుద్ధ గ్రంథం.

– **'మీరు' నియమించిన 'మీ' పారంపర్యాచారముల వలన దేవుని వాక్యమును 'నిరర్థకము' చేయుదురు.** *(మిగతా సెంటర్ స్ప్రెడ్‌లో)*

# పంద్రాగస్టు : రెవ.వి.కుమార్‌దాస్

రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యం సుమారు ప్రపంచ దేశాలన్నిటిని శాసించిన శతకాలు ఎన్నో. బ్రాటను భారతదేశాన్ని సుమారు 200 సంవత్సరాలు పాలించింది. కానీ మారుతున్న కాలానికి, రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా అప్పటి బ్రిటీష్ పాలనలో ఉన్న ప్రపంచ దేశాలలో, దేశ నాయకుల్లో, ప్రజల్లో స్వాతంత్ర్య గాలులు వీచుట ప్రారంభమై, పెనుతుఫానులై బ్రిటీష్ పాలనకు, పాలకులకు సమస్యలు సృష్టించడం జరిగింది. బ్రిటిష్ పాలకులు కూడా మారుతున్న ప్రపంచ స్థితిగతులకు అనుగుణంగా వారి ఆధీనంలో ఉన్న కాలనీలకు స్వాతంత్ర్యాన్ని ప్రసాదించారు. అట్టి తరుణంలో భారతావనిలో సుమారు 1920 సంవత్సరం నుండి జరుగుచున్న స్వాతంత్ర్య పోరాటాలకు ప్రతిఫలంగా 1947 ఆగస్టు 15వ తేదీన (అదే పంద్రాగస్టు) భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధింపజేసారు. ఈ ప్రక్రియలో పాల్గొన్న ముఖ్య బ్రిటిష్ ప్రభుత్వ ప్రతినిధులుగా సి.ఆర్.అట్లీ, మౌంట్‌బాటెన్, భారతదేశ పోరాట నాయకులు ఎందరో ఉన్నా, ప్రముఖంగా మహాత్మాగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ పేర్లను ఉటంకించుటలో తప్పులేదు.

ఆగస్టు 14, 1947 అర్థరాత్రి భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన శుభగడియలలో ఢిల్లీలోని పార్లముంటు హౌస్ నుండి జవహర్‌లాల్ నెహ్రూ చేసిన "Tryst with Destiny'' ఉపన్యాసం ప్రశంసించదగినది. వాటిలోని కొన్ని మాటలు "At the stroke of the midnight hour, when the world sleeps, India awake to life and freedom".

Freedom, Liberty, Independence అనే పదాలు వేరైనా భావం ఒక్కటే. విడుదల, స్వేచ్ఛ, స్వతంత్రం. బ్రిటిష్ సామ్రాజ్య కొలువు నుండి విడుదలై, ప్రజలంతా స్వేచ్ఛను అనుభవిస్తూ స్వతంత్ర రాజ్య పాలనలోనికి రావడం.

క్షేత్రస్థాయిలో ఈ స్వేచ్ఛను ప్రజలకు ప్రసాదించడానికి భారత నేతలకు మరి మూడు సంవత్సరాలు పట్టింది. 1950 జనవరి 26న దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం లభించింది. ఆ మూడు సంవత్సరాలలో శ్రమించి, విశేష కృషిచేసి, అంబేడ్కర్ గారి ఆధ్వర్యంలో నిపుణులు తయారు చేసిన భారతరాజ్యాంగం కూడా అదేరోజు అధికారికంగా భారత పరిపాలన సంవిధానం కావడం మూదావహం.

ఒనగూరిన భారత రాజ్యాంగ వ్యవస్థ భారతీయులకు ఎన్నో స్వేఛ్ఛాసదుపాయాలు కలిగించిన మాట వాస్తవం. అయితే అట్టి స్వేచ్ఛను కొన్ని పరిధులలోనే అనుభవించాలనే ఆంక్షలు కూడా ఉన్నాయి. అంటే స్వేచ్ఛ విచ్చలవిడిగా అనుభవించేది కాదు, అవధులున్నాయి.

దరిమిలా జనజీవన స్రవంతిలో స్వేచ్ఛాయుత భారతీయులకు ఎన్నోకట్టుబాట్లు, అవరోధాలు, పౌరుల జీవితాలను శాసించడానికి అనేక ప్రభుత్వపరమైన నిబంధనలు, కాలక్రమేణా వచ్చాయి, ఇంకా వస్తూనే ఉన్నాయి.

కాబట్టి స్వేచ్ఛా (Freedom) absolute అవధులు లేనిది కాదు. ఒక మనిషి స్వేచ్ఛ మరియొక మనిషి స్వేచ్ఛను విచ్ఛిన్నం చేయకూడదనే సత్యం విధితమౌతుంది. అందుకే ఒక పెద్దాయన అన్నారు "Absolute freedom corrupts absolutely". చూస్తే ఈ స్వేచ్ఛ అనే పదానికి సరైన ఖచ్చితమైన భావాన్ని ప్రసాదించుట అంత సుళువైన పనికాదని తేటతెల్లమౌతుంది. కొంత గందరగోళం, అస్పష్టత గోచరిస్తుంది.

క్రైస్తవులకు బైబిలు ఒకేఒక ఆధారం, పవిత్రమైనది. మనసావాచా నమ్మేది. ప్రపంచంలోని అన్ని రంగాలపై బైబిలు విషయ విచారణ కలిగి ఉంది. బైబిలు రచనలను పరిశీలిస్తే స్వేచ్ఛపై ఎన్నో తలంపులు గోచరిస్తాయి. వాటి మంచిచెడులను ప్రక్కనపెట్టి వాటిలో కొన్ని పరిశీలనార్థం.

✻ ఆదిలోనే, ఆదికాండంలోనే ఏదెను వనములో ఆదామునకు స్వేచ్ఛలేదు. "అయితే మంచిచెడ్డల తెలివినిచ్చు వృక్ష ఫలములను తినకూడదు" ఆది 2:17

✻ నోవహు జీవితంలో, ప్రత్యేకించి ఓడ తయారు చేయుటలో స్వీయ స్వేచ్ఛ లేదు.

✻ ఇలా ఎన్నో సందర్భాలను ప్రక్కనపెడితే, మోషే గారు 10 ఆజ్ఞలలో ఏమి చేయాలి, ఏమి చేయకూడదు అనే అంశాలపై లిఖితపూర్వకంగా వివరణ ఇచ్చి ఇశ్రాయేలియుల జీవితాలను శాసించడం జరిగింది.

✻ తరువాత వచ్చిన న్యాయాధిపతులు, రాజులు, ప్రవక్తలు అందరియొక్క పని ఒకటే. ఇశ్రాయేలీయుల జీవనశైలిని శాసించడం (మంచి కొరకైతే కావచ్చు).

అయితే స్వతంత్రత, స్వేచ్ఛ... ఈ పదాలకు నిజమైన అర్థం, పరమార్థం ఎక్కడ ఉంది? యేసుక్రీస్తు జీవితశైలిలో, ఆయన ప్రభోధాల్లో ప్రస్ఫుటంగా కన్పిస్తుంది. క్రీస్తు అవతరణతో క్రైస్తవులకు, ప్రపంచ ప్రజలకు స్వేచ్ఛ స్వతంత్రతలు ఒనగూరాయి. క్రీస్తురాకడతో నూతన నిబంధన ద్వారా నూతన ఆలోచనలకు, నూతన జీవనశైలికి, మత విధానాలకు అంకురార్పణ జరిగింది. చివరికి స్వేచ్ఛ అనే పదానికి స్వతంత్రతకు సరియైన నిఖార్సైన నిర్వచనం బైబిల్‌లో లభ్యం.

✻ సత్యము మిమ్మును స్వతంత్రులనుగా చేయును. యోహాను 8:31

✻ ఈ సత్యము ప్రజలకు లభించే స్థానం ఖచ్చితంగా యేసుక్రీస్తులోనే.

నేనే మార్గమును, సత్యమును... యోహాను 14:6

స్వతంత్రతను సంతరించుకొన్న క్రీస్తు అట్టి స్వతంత్రతను తన జీవితంలో ఉపయోగించిన రీతి పరిశీలించడం అనివార్యం, అవశ్యం.


1. క్రీస్తు తన స్వేచ్ఛను ఇతరులను మోసగించుటకు ఉపయోగించుకొనలేదు. "ఆయన దూషింపబడియు, బదులు దూషింపలేదు" 1 పేతురు 2:23

2. క్రీస్తు తన స్వతంత్రతనుబట్టి తిరుగాబాటు చేయలేదు. మౌనముగా ఉండెను. "వారు ఆయన వస్త్రములను తీసివేసి, ఆయనకు ఎర్రని అంగీ తొడిగించి, ముళ్ళకిరీటమును అల్లి ఆయన తలకుపెట్టి..." మత్తయి 27:28-30.

3. క్రీస్తు స్వతంత్రతను కలిగియుండి కూడా, ప్రజల పాపముల కొరకై సిలువ మ్రానుపై వ్రేలాడాడు. "మన పాపముల విషయమై చనిపోయి... ఆయన తానే తన శరీరమందు మన పాపములను మ్రానుపై మోసికొనెను." 1 పేతురు 2:24.

పాపపంకిలమైన ప్రపంచానికి, నిజమైన స్వాతంత్ర్యం, స్వేచ్ఛ యేసుక్రీస్తు ద్వారా మాత్రమే లభిస్తుంది. ప్రపంచ ప్రజలు ప్రత్యేకించి క్రైస్తవులు క్రీస్తును అనుకరించి ఆయన సమకూర్చు స్వతంత్రత, స్వేచ్ఛ ద్వారా నిజమైన స్వతంత్రులముగా కొనసాగి క్రీస్తులో మమేకమవుదాం.

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక





బ్రదర్ వై కనకరాజు, హోలీ బైబ్లిసిస్ట్

# చలనం

విశ్వమంతా చలిస్తుందన్నది మనమెరిగిందే. విశ్వం అంటే అందున్న సమస్తం. ఆ సమస్తంలోనే మనమున్న భూగోళం అందో చిన్నభాగం. ఆ చిన్న భాగంలోనే ఉన్న మనం ఆ దృష్ట్యా మరీ చిన్నవాళ్లం. అయినా అందులో కూడా మనకంటే చిన్నవి, పెద్దవి, సాధు, క్రూర, జంతు, కీటక, జలచరాలెన్నో కలవు. అన్నీ చలించేవే. విశ్వంలో గల ప్రతి వస్తువూ చలించేదే. ఈ మహా విశ్వాన చలిస్తూ మిగితా వాటిపై ఆధిపత్యం చలాయించే మనదొక ప్రత్యేక జీవన శైలి. మన జీవన విధానంలో కాలక్రమేణా అనేక మార్పులు, కట్టుబాట్లు, వావి వరుసలు, ఎక్కువ తక్కువ భేదాలు, ధనిక బీద తారతమ్యాలే గాక పారంపర్యాచారములు కొన్ని చలిస్తూ మన ఎదుగుదలతోబాటు ఎదుగుతున్నాయి. మరి కొన్ని పారంపర్యాచారములు మృగ్యమైపోతున్నాయి. అలా మృగ్యమైపోయే వాట్లో మంచివి ఉండకుండేట్లు చెడువి మాత్రమే ఉండేట్లు మనమే జాగ్రత్త పడాలి. మన ఎదుగుదలతోబాటు మంచి ఎదగాలి, చెడు తగ్గాలన్నది ప్రాముఖ్యం. విశ్వంలో మనకు కన్పించే, కన్పడని ప్రతి వస్తువూ... తుదకు మనం కూడా నిత్యం చలిస్తూనే ఉంటాం. అదే సృష్టి వైచిత్రి! అలా చలిస్తూ ఓ నాటికి ఎవరికీ కనబడకుండా పోతాం. ఇందులోనూ మనదే ప్రత్యేకం. సృష్టిలో మరే జీవికి లేని భాగ్యం మనకోటుంది. కోటానుకోట్ల జీవులు నశిస్తున్నా వాటిని గుర్తించం. కానీ మనం ఈ లోకం వీడినా అనేక గుర్తులుంచిపోతున్నాం. రాబోవు తరానికి అవి ఓ జ్ఞాపకం. 'మనకు ఊహ తెలిసినప్పటినుండి మన చలనం ఎలా ఉందన్నది ఎరుగుతూ చలిస్తుంటే ఆ చలనం వల్ల లభించే జీవితం అనేక తరాలకు మార్గదర్శి. విశ్వంలో మనల్ని ఇంత ప్రత్యేకంగా నిర్మించి జీవింపజేస్తున్న దేవుడు మన జీవిత చలనానికి మార్గనిర్ధేశకుడైతే ఆ జీవితం ఈ లోకాన మరింత గొప్పదిగా అనేక తరాల వారికి వెలుగునిస్తుంది'. విశ్వంలో ప్రతి వస్తువూ చలనం కలిగి ఉంటూ అనాదిగా ఆయన ఆజ్ఞను పాటిస్తున్నాయని పరిశుద్ధ గ్రంథం చెప్తుంది. దేవుడు మనల్ని వాటిలా చేయలేదు. మనల్ని ఆయనవలే స్వయిష్టాలు నెరవేర్చుకొనే స్వతంత్రుల్నిగా చేసారు. దేవున్ని నమ్ముట నమ్మకపోవుటన్నదాంట్లో ఎవరిష్టం వాళ్లది. ' ఈ లోకంలో మన చలనం ఎలా ఉంటే అందరికీ ఆశీర్వాదకరంగా ఉంటుందో సంపూర్ణంగా తెలియజేసే పరిశుద్ధ గ్రంథాన్ని దేవుడు ఇచ్చారు. ఇది ఆయన ఉచిత కృప. ఆ గ్రంథాన్ని చదివినంత మాత్రాన లాభం లేదు. చదివిన దాన్ని గ్రహించి ఆచరిస్తేనే మనం దేవుని పిల్లలంగా దేవునిచే గుర్తించబడతాం'. దేవుని సృష్టే చలనంలో ఓ క్రమాన్ని కన్పరిస్తే... ఆయన పిల్లలంగా మనం మరెంత క్రమాన్ని మన బ్రతుకు చలనంలో కన్పరచాలోనన్నది అనుక్షణం గుర్తెరుగుతూ ఈ జీవనం సాగించాలి. అవునో కాదో ఆలోచించాలి!

(ఇది మునుపటిదే. పాఠకుల కోరికపై కొద్దిపాటి మార్పులతో మరోసారి ఇవ్వడమైనది!)

"ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము..... మా కొరకు ప్రార్థించుడి"

**గమనిక** అనేకమంది చందాదారులు, ప్రకటన కర్తల సూచనపై 'క్రైస్తవనాడు' స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అకౌంట్ నెంబరు ఇస్తున్నాం. ఇది 'క్రైస్తవనాడు' సబ్ - ఎడిటర్ మరియు డిజైనర్ బ్రదర్ వై.ధనరాజు కు సంబంధించినది. చందాదారులు, ప్రకటనకర్తలు తమ సౌకర్యాన్ని బట్టి ఈ క్రింది అకౌంట్‌లలో సొమ్ము జమచేయొచ్చని తెలియజేస్తున్నాం. - ఎడిటర్

**CHRISTAVANAADU**
**Andhra Bank**
***Current A/C* : 13 96 111 00 00 00 52**
IFS Code : ANDB0001396
Adarsha Nagar Branch, Visakhapatnam

**Y.DHANA RAJU**
**State Bank of India**
**S/B A/c No.: 34513409917**
IFS Code : SBIN0010602
Vishalakshi Nagar, Visakhapatnam

సం॥ చందా ₹ 200. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!**
చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం బాధ్యత వహించలేం. చందాలు, ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకొని 7981542666 / 9866113513 నంబర్లకు ఫోన్ చేయండి.

మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు, అలాగే మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగబోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరలా రప్పించును. ★

'క్రైస్తవనాడు'లో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే, పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

ఎడిటర్ కుటుంబీకులు వ్రాస్తున్న వివరణలన్నీ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కాకండి.

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న పరిశుద్ధ గ్రంథ వాక్యాన్ని బట్టి 'క్రైస్తవనాడు' స్వరచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

'క్రైస్తవనాడు' విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి. మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకొండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి. మీ పరిచర్యా వివరాలు తెలిపి ప్రచురింపజేసుకోండి.

'క్రైస్తవనాడు' - ఆధ్యాత్మిక, రాజకీయ, సామాజికంగా సంచలనాత్మక వివరణలు, వార్తలు, విశ్లేషణలతో లక్షలాది క్రైస్తవులకు మరియు ఇతరులకు పరిచయమైన పేరు!




రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము. ★
వచ్చుతరము తెలిసికొనునట్లుగా ఇది వ్రాయబడవలెను సృజింపబడబోవు జనము యెహోవాను స్తుతించును. ★
ఈ మాటలు నమ్మకమును నిజమునైయున్నది గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు. ★

'యథార్థ' రాతల్లో దమ్మున్న పేపరని పాఠకులిస్తున్న సాక్ష్యాన్ని బట్టి 'దేవునికి స్తోత్రం'.

# దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

హోలీ బైబిల్ / దేవుని మాట × సైన్స్ / శాస్త్రజ్ఞుల మాట

బ్రదర్ వై.లీలా రవిరాజు



## 'నిధి' అంటే?

గత కొన్నేండ్ల నుండి నిధుల కోసం అన్వేషణలు జరుగుతున్నాయి. మన దేశంలోనైతే గుప్త నిధులు, మొఘలుల నిధులు, శ్రీ కృష్ణదేవరాయులు భద్రపరచిన నిధులను గూర్చి అన్వేషణలు జరుగుతున్నాయనీ వినే ఉంటారు. కొన్ని శతాబ్దాల క్రితం జీవించిన వారు దాచిన నిధుల వెతుకులాటలో శాస్త్రవేత్తలు నిమగ్నమైపోయారు. కొన్నింటిని వెలికితీసారు. మరికొన్నింటిని అన్వేషిస్తున్నారు. అప్పట్లో నిధులంటే వజ్రాలు, మాణిక్యాలు, బంగారునాణేలు మొదలుగునవి. వీటినే వారు ఆస్తులుగా పరిగణించేవారు. అందుచేతనే జాగ్రత్తగా భద్రపరిచేవారు. నేడైతే భవనాలు, భూములు, ధనం, కార్లు వగైరా ఆస్తులుగా పరిగణిస్తున్నారు. ఈ 'లోకం' కోసం బ్రతికేవారు వీటికోసమే ప్రయాసపడతారు. గాని పరలోకం కోసం బ్రతికేవారు కూడా వీటి విషయమై సతమతమైపోవడం ఎంతవరకు న్యాయం? క్రైస్తవులకు దేవుని జ్ఞాన గ్రంథమైన పరిశుద్ధ గ్రంథం ఆధారం. 'నిధి' అని దేవుడు దేని గూర్చి అన్నారో చూద్దాం...

**తన 'నిధులలో' నుండి 'గాలిని' ఆయన బయలువెళ్లజేయును.** ★

చూసారా! గాలిని తన 'నిధులలో' నుండి బయలువెళ్లజేస్తున్నారని అర్ధమౌతుంది. భూమ్మీద కాలుష్యం పెరిగిపోతున్నా... ఎప్పటికప్పుడు స్వచ్ఛమైన 'గాలి'ని మనం పీలుస్తున్నామంటే అందుక్కారణం ఆయన నిరంతరం 'గాలి'ని బయలువెళ్ళజేస్తున్నారు. ఎందుకంటే భూమ్మీద జీవి ఉనికికి కారణం గాలేనన్నది తెలుసు. జీవం ఉండాలంటే గాలి తప్పనిసరని చదువుకున్నాం. నీటిని తయారుచేయుటకు కూడా గాలి ప్రధాన భూమిక పోషిస్తుందనీ పాఠ్యాంశాల్లో చదువుకున్నాం.

దీనిబట్టి 'నిధి' అంటే అందరినీ బ్రతికించేది, ఎప్పటికప్పుడు కొత్తదనాన్ని సంతరించుకొనేదని అర్ధమౌతుంది. తద్వారా లోకానికి శ్రేయస్కరంగా ఉండేదని దేవుడు వ్రాయించిన వాక్యంబట్టి గ్రహించాలి. మరి నేడు 'నిధులు' అని అనుకుంటున్నవాటితో ఇవేవైనా జరుగుతున్నాయా? జరిగితే మంచిదే గాని అత్యధికశాతం జరుగుటలేదనే చెప్పాలి. ఆస్తులకోసం తగాదాలు, హత్యలు, కిడ్నాపులు, రక్తసంబంధికులు కూడా వేరైపోవడం, మోసాలు ఇలా చెప్పుకుంటూ పోతే అంతుండదు. ఈ లోకంలో సంపాదించినవే ఆస్తులనుకుంటే పొరపాటే. ఈ పొరపాటును క్రైస్తవేతరులే గాకుండా క్రైస్తవులు కూడా చేయుటవల్ల అనేకమంది ఆధ్యాత్మికులు విచారం వ్యక్తం చేస్తున్నారు. ఇలా ఆస్తులను కూర్చుకొనుట వలన దేవుడిచ్చే శాంతిని కోల్పొయి, అశాంతి పరులుగా లోకంలో నిర్వీర్యమైపోతున్నారని దేవుని ఎరిగినవారి ఆవేదన. ఆస్తులు ఉండొచ్చు గాని అవి దేవునివలన కలిగినవైయుండాలి. దేవుని ద్వారా కలిగినవైతే అవి పదుగురికి ధారాళంగా వినియోగిస్తారు. అంతేగాని తమసొంత ఆస్తులుగా మలచుకోరు. వారికున్నది అనేకులకు ఉపయోగపడితే దేవుడే మరింత వృద్ధి చేస్తారు. అటువంటి నమ్మకం ఉన్నవారు తప్పనిసరిగా వినియోగిస్తారు. అనేకులకు మాదిరికరంగా ఉంటారు. యేసుక్రీస్తు, ఆయన్ను అనుసరించిన అప్పటి ఆయన శిష్యులు అలానే జీవించారు. వారిని అనుసరించే వారికి మాదిరి ఉంచిపోయారు. ఆ మాదిరిని అనుసరించేవారే 'క్రైస్తవులు'. తద్విరుద్ధంగా బ్రతికే వారందరు క్రైస్తవ ముసుగులోనున్న మోసగాళ్లే! పరిశుద్ధ గ్రంథాన్నిబట్టి చెప్పాలంటే క్రూరమైన తోడేళ్లు. వీరి జాబితాలో క్రైస్తవులు ఉండరాదనే మా వేదన. అనేకులకు మాదిరిగా ఉండాలన్నదే మా కోరిక కూడా.

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : జె.సి. డిజైన్స్ , మెదక్ & విశాఖ. ఫోన్ : 9866113513


**ఎందుకు?! :** 'క్రైస్తవనాడు'లో హైందవ పండితులు, ఇతరులు, సినిమావాళ్లుచెప్పేవి మరియు రాజకీయాలను గురించి ప్రచురించుటెందుకన్నది 'మనలో' అనేకుల సందేహం! హోలీ బైబిలు దేవుని గ్రంథమంటూ బోధిస్తూ ఇతరులను, సినిమావాళ్లను చులకనజేసి మాట్లాడే ప్రబుద్ధులెందరో 'మనలో' ఉన్నారు. క్రైస్తవేతరుల మాటలు, చేతలే అంతలా ఆలోచింపజేస్తుంటే.. జీవంగల దేవుని మాటలు మరెంతలా ఆలోచింపజేయాలి! 'మనలో' ఎందరి మాటలు, చేతలు లోకాన్ని ఆలోచింపజేసి ప్రభావితం చేయగలుగుతున్నాయోనన్నది తెలిపేందుకే 'క్రైస్తవనాడు'లో అవి ప్రచురిస్తున్నాం. ఇక రాజకీయాలను గురించి... ఆ యా కాలాల్లో జరిగిన సమకాలీన రాజకీయాలు. సంగతులను అనేకం హోలీ బైబిల్లో దేవుడు వ్రాయించారు. 'నర'లోక సంగతులనే అవగాహన చేసుకోలేనివారు 'పర'లోక సంగతులను ఎలా గ్రహించగలరు? అందుకే 'నర'లోక రాజకీయ సంగతులు 'క్రైస్తవనాడు'లో చోటుచేసుకుంటున్నాయి. తొలి నుంచీ 'క్రైస్తవనాడు'ది అదే ఒరవడి. అందుకు హోలీ బైబిలే మాకు మాదిరి. అందుకే 'క్రైస్తవనాడు'కు అంత ఘనత! అందుకు 'దేవునికి స్తోత్రము'.

**ANDHRA PRADESH :** CHRISTAVANAADU,
13 - 237. Ambedkar Nagar, Old Police Station Center,
Nr. TIC Point, Arilova, Visakhapatnam - 530 040.
Andhra Pradesh State, INDIA.
Call : 9346960601, 9866113513

**TELANGANA :** CHRISTAVANAADU
C/o A.Prem Kumar, 1-5-89/6,
CSI Mission Compound,
Sadasivpet, Medak Dist - 502 291
Telangana State, INDIA. Call : 9346960601

# ప్రకటన గ్రంథము 11

**'ప్రకటన గ్రంథం' పై వివరణలు ఇప్పటివరకు మీరు రకరకాలుగా వినుంటారు!**
**అందుకు సంబంధించి ఓ వివరణ సీనియర్ పాస్టర్ ఎ.యం.అబ్రహాంగారి కలం నుంచి 'క్రైస్తవనాడు'కు ప్రత్యేకం!**



తెలంగాణ రాష్ట్రం, సంగారెడ్డి జిల్లాలో నివాసముంటున్న **పాస్టర్ ఎ.యం.అబ్రహాము** గారు ఏడు పదుల వయసులోనూ నిత్యం పరిశుద్ధగ్రంథాన్ని ధ్యానిస్తూ.. రచనలు చేస్తూనే ఉంటారు. సత్యాన్ని ఉన్నదున్నట్లు సమాజానికి అందించాలన్న ఆశయాన్ని పుష్కలంగా కలిగిన సీనియర్ పాస్టర్ రెవ.అబ్రహాము గారు అనుట అతిశయోక్తికాదు. వీరెంతో అనుభవజ్ఞులు.. నిగర్వి. అది వారింటికి వెళ్లేవాళ్లకి స్పష్టంగా కనబడుతుంది. వారి ఇతర రచనలు కూడా దీని తరువాత పాఠకులు చదువగలరు **– ఎడిటర్.**

28. సూర్యుని ధరించిన స్త్రీ 31/2 సంవత్సరములు పారిపోవుట (12:6) అనగా ఇశ్రాయేలు ప్రజలు
అరణ్యములోనికి పారిపోవుట.
29. పరలోకమందు యుద్ధము (12:7–12)
30. ఎఱ్ఱని మహా ఘటసర్పము (సాతానుడు) సూర్యుని ధరించుకొనిన స్త్రీని ముట్టడించుట (12:13–16).
31. సముద్రమునుండి కౄరమృగము వచ్చుట :క్రీస్తు విరోధి ప్రజలపై అధికారము పొందుకొనుట
(13:1–10, 18).
33. భూమి మీద నుండి వచ్చు క్రూరమృగము అనగా అబద్ధ ప్రవక్త ఈ క్రూరమృగము భూప్రజలు
యొదటి క్రూరమృగమును ఆరాధించునట్లు బలవంతము చేయును (13:11–17).
34. మగ శిశువు అనగా 144000 మంది ఇశ్రాయేలీయులు దేవునియెదుట సమర్పించబడుట (14:1–5).
35. ఒక దూత నిత్య సువార్తను ప్రకటించుట (14:6–7).
36. వేరొక దూత మహాబబులోను కూలిపోయెను అని ప్రకటించుట (14:8)
37. క్రూరమృగమును ఆరాధించువారు దేవుని ఉగ్రతకు గురి ఆగుదురని మరొక దూత ప్రకటించుట (14:9–12).
38. హత సాక్షులు ధన్యులు అని ప్రకటింపబడుట (14:13)
39. భూమి పైరు పండినది కొడవలి పట్టి కోయబడుట (14:14–16) అనగా హార్‌మెగిద్దోను యుద్ధము.
40. భూమి మీద నున్న ద్రాక్ష పండ్లు కోయబడి దేవుని కోపమును ద్రాక్షల పెద్ద తొట్టిలో త్రొక్కబడుట
(14:17–20) అనగా హార్‌మెగ్గిద్దోను యుద్ధము.
41. ఏడుగురు దూతలు ఏడు దేవుని కోపముతో నిండిన ఉగ్రత పాత్రలు భూమిపై కుమ్మరించుటకు
సిద్ధమగుట (15:1, 6–7).
42. శ్రమల కాలములో హతసాక్షులైన వారు దేవుని ఆరాధించుట (15:2–4).
43. పరలోకమందు సాక్షపు గుడార సంబందమైన ఆలయము తెరువబడుట (15:5, 16:1).
44. మొదటి ఉగ్రత పాత్ర : భాధకరమైన చెడ్డపుండ్లు (16:2)
45. రెండవ ఉగ్రత పాత్ర : సముద్రము రక్తముగా మార్చబడుట (16:3)
46. మూడవ ఉగ్రత పాత్ర : నదులు రక్తముగా మార్చబడుట (16:4–7)
47. నాలుగవ ఉగ్రత పాత్ర :మనుష్యులు సూర్యుని తీవ్రమైన వేడిమితో కాల్చబడుట (16:8–9)
48. అయిదవ ఉగ్రత పాత్ర : చీకటి కమ్ముట (16:10–11)
49. ఆరవ ఉగ్రత పాత్ర : యూఫ్రటీసు నది ఎండి పోవుట (16:12)
50. కప్పల వంటి మూడు అపవిత్రాత్మలు బయలు వెడులుట : హార్‌మెగిద్దోను యుద్ధమునకు రాజులను పోగు చేయుట (16:13–16).
51. ఏడవ ఉగ్రత పాత్ర : పెద్ద భూకంపము, నిజముగా ఉన్న ఆనాటి మహా బబులోను పట్టణము
మరియు ఇతర అన్య జనుల పట్టణములు కూలిపోవుట (16:17–21, 18:1–24).
52. భూరాజులు మహావేశ్యతో వ్యభిచరించుట (17:1–5).
53. మహా వేశ్యచే పరిశుద్దులు హతసాక్షులుగా చంపబడుట (17:6–7).
54. ఎనిమిదవ రాజ్యము ఏర్పడుట (17:8–13)
55. గొఱ్ఱెపిల్లతో యుద్దము (17:14)
56. మహా వేశ్యతో నున్న యుద్దము (17:15–18)
57. గొఱ్ఱెపిల్ల వివాహము (19:1–10)
58. క్రీస్తు రెండవ రాకడ (19:11–16)
59. హార్‌మెగిద్దోను యుద్దమందు చంపబడనున్న ప్రజల మాంసము తినుటకు ఆకాశమందు ఎగురుచున్న సమస్త పక్షులను ఒక దూత పిలుచుట (19:7–18)
60. హార్‌మెగిద్దోను యుద్దము (19:19–21)
61. సాతానుడు బంధించబడుట (20:1–3)
62. మొదటి పునరుత్థానము పూర్తి అగుట క్రీస్తు వెయ్యి సంవత్సరముల పరిపాలన ప్రారంభమగుట
(20:4–6)
63. వెయ్యి సంవత్సరముల పరిపాలన తరువాత సాతానుడు చెర నుండి విడిపించబడుట (20:7)
64. సాతానుడు భూప్రజలను మోసగించి దేవునికి విరోధముగా చివరి తిరుగుబాటు చేయుట (20:8–9)
65. సాతానుడు నరకములో పడద్రోయబడుట (20:10)
66. రెండవ పునరుత్థానము : దుర్మార్గులైన మృతులు తీర్పుపొందుట (20:11–15)
67. క్రొత్త ఆకాశము, క్రొత్త భూమి : మానవుడు పాపముచే పోగొట్టుకొనిన పరదైవము తిరిగి పొందుకొనుట (2:11, 3–8,21:24, 22:5)
68. దేవుని రాజధాని పట్టణము, అనగా నూతన యెరూషలేము పరలోకము నుండి భూమిపైకిదిగి
వచ్చుట (21:2,9:23)

4.2. నందు యోహాను ఆత్మవశుడయ్యెను, ఇట్టి అనుభవము తాను 1 :10లో కూడ పొందియున్నాడు.

4.2. నందు పరలోకమందు ఒక సింహాసనము వేయబడి యుండెను అని చదువుచున్నాము ఇది
పరలోకమందు నిజముగా ఉన్న దేవుని సింహాసనము, పరలోకమందు నిజముగా సింహాసనము ఉన్నట్లుగా ఈ క్రింది వేద భాగములలో కూడ చదువగలము.
(ప్రక 1:4, 3:21, 4:2–6, 4:9–10, 5:1, 5:6–7, 5:11, 5:13, 6:16, 7:9–11. 7:15, 7:17, 8:3, 12:5, 14:3, 14:5, 16:17, 19:4–5, 20:4, 20:11, 21:5, 22:1, 22:3).

**4:2 ప్రకారము యోహాను "ఆ సింహాసనముపై ఒకడు ఆసీనుడై యుండుట చూచెను" అనగా దేవుడు ఆ సింహాసనముపై ఆసీనుడై, అనగా దేవుడు నిజమైన ఒక వ్యక్తి అయి యున్నాడు ఒక వ్యక్తి అయి యున్నాడు. కాని ఇతడు ఆత్మ స్వరూపి ప్రకటన 4:2 లో పరలోకమందు దేవుని సింహాసనముపై దేవుడు ఆత్మ స్వరూపియై యున్నాడు. మరి ఇంకెందరు ఆత్మ స్వరూపులైయున్నారు ?**

**జవాబు :** దేవునితో పాటు మరి ఇంకను 10 విధములైన ఆత్మ స్వరూపులున్నారు.

1. సెరాపులు (యెషయా 6:1–7).
2. కెరూబులు (ఆది 3:24, యెహెజ్కెలు 1:5:28, 8:1–4, 10:1–22)
3. నాలుగు జీవులు (ప్రకటన 4:-, 5:14, 6:1–8, 7:11, 14:3, 15:7,19:4)
4. ఆత్మ మృగములు (రోమా 1:20, 2కొరింథీ 12:1–4, 2రాజులు 2:11–12, 6:13–17, జెకార్యా 1:8–11, 6:1–8, ప్రక 19:11–21)
5. ప్రధాన దూతలు : వీరు రాజ్యములను మరియు గ్రహములపై ( ) అధికారము పొందినవారు
(కొలస్సీ 1:15–18, 1థెస్స 4:16, యూదా 9 ఈ ప్రధాన దూతలను నాలుగు విధములైన వారిగా చూడగలము.

ఎ. మిఖాయేలు : ఇతడు ప్రధాన అధిపతులలో ఒకడు ఇతడు ఇశ్రాయేలు అధిపతి (దానియేలు 10:13, 10:21, 11:1, 12:1, 1థెస్స 4:16, యూదా 9, ప్రక 12:7–9).
బి. గబ్రియేలు : ఇతడు దేవుని యెదుట నిలుచుండువాడు (దానియేలు 8:16–19, 9:20–23, 10:8 నుండి 11:1, లూకా 1:19, 1:26).
సి. **లూసిఫర్ :** తెలుగు బైబిల్‌లో ఇతని పేరు తోజో నక్షత్రము అని వ్రాయబడినది (యెషయా 14:12). ఇతనిని గురించి వ్రాయబడిన వేద భాగములు (యెహెజ్కేలు 28:11–17, మత్తయి
4:1–11, లూకా 10:18, ఎఫెసీ 2:2, ప్రక 12:7–9)
డి. పారసీకుల రాజ్యాధిపతి మరియు గ్రేకేయుల అధిపతి (దానియేలు 10:13, 11:1, ప్రక 11:7, 17:8)

6. సామన్యమైన దూతలు (బైబిల్‌లో అనేక చోట్ల)
7. దయ్యములు (కీర్తనలు 106:37, మరియు ఇతర చోట్ల)
8. మిడత దయ్యములు (ప్రక 9:1–11)
9. గుఱ్ఱపు రౌతులుగా ఉన్న దయ్యములు (ప్రక 9:12–21)
10. మానవుని ఆంతర్యములో ఉన్న అంతరంగ పురుషుడు (అనగా మానవునిలో ఉన్న మానవుని ఆత్మ మరియు ప్రాణము)

**(12వ, తదుపరి 'క్రైస్తవనాడు'లో)**

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక


**డా.జాయ్ చెరియన్ (ఫౌండర్ : యు.పి.ఎఫ్. హైద్రాబాద్) రచించిన 'హృదయపరీక్ష' పుస్తకంలోని ఆర్టికల్స్‌ను పాఠకులకు అందించాము. 2018 జూన్ 1-15 నుంచి వారు వ్రాసిన '1000 దేవుని వాగ్దానములు' పుస్తకంలోని ఆర్టికల్స్‌ను అందిస్తున్నాం. చదవండి.. మీ స్పందనలూ తెలపండి. విశ్వాసులు బలపడేందుకు ఈ ఆర్టికల్స్ తోడ్పడగలవని భావిస్తున్నాం. డా. జాయ్‌చెరియన్ గారు 'క్రైస్తవనాడు'కు అందిస్తున్న ప్రార్థనా సహకారములను బట్టి ఈ సందర్భానా వారికి మా కృతజ్ఞతలు తెలుపుతున్నాం**

**- బ్రదర్ వైకెయార్ కుటుంబం, తెలుగు రాష్ట్రాలు.**

# 10. నీ పిల్లలను నేనే రక్షించెదను

- యెషయా 49:25

"యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు - బలాఢ్యులు చెరపట్టినవారు సహితము విడిపింపబడుదురు భీకరులు చెరపట్టినవారు విడిపింపబడుదురు నీతో యుద్ధము చేయువారితో నేను యుద్ధము చేసెదను నీ పిల్లలను నేనే రక్షించెదను." - యెషయా 49:25

తల్లిదండ్రులు ఎప్పుడూ తమ పిల్లల గురించే చింతిస్తారు. వారి భవిష్యత్తు ఏమవుతుందోనని కలవరపడుతుంటారు. పిల్లలు రక్షింపబడాలని ఎంతో ప్రార్థన చేస్తారు. అట్టివారికి ఇది దేవుని వాగ్దానము - నీ పిల్లలను నేనే రక్షిస్తానని. పిల్లలనుగూర్చి చింతింపకుడ ప్రార్థన చేస్తే దేవుడే వారిని రక్షిస్తాడు.

ఒకసారి నన్ను ఒక గృహప్రవేశమునకు పిలిచారు. వారికి 30 సంవత్సరముల వయస్సుగల కుమారుడున్నాడు. అతడి మానసిక స్థితి సరిగా లేనందున కోపమొస్తే ఇంట్లో వస్తువులన్నీ పగులగొడతాడట. ఆ కుమారుని విషయమై తల్లిదండ్రులెంతో చింతిస్తున్నారు. అమ్మా, నేను వృద్ధాప్యములో ఉన్నాను. కుమారుని మానసిక పరిస్థితి సరిగాలేదని అతనిని కోడలు విడిచిపెట్టింది. ఈ కుమారుని సంగతేంటి? మాకేదైనా జరిగితే కుమారుని ఎవరు చూస్తారు? అని బాధపడుతున్నారు. నేను ఆ సహోదరునితో మీరేమి భయపడకండి. రేపటిగూర్చి చింతించకండి. ఏనాటి కీడు ఆనాటికి చాలు. చింతించుట మాని ప్రార్థన చేయండి. దేవుడే చూచుకుంటాడని చెప్పాను. అతడికొరకు ప్రార్థన చేయమని కోరారు. నేను ఆ కుమారుని కొరకు ప్రార్థన చేసి మందిరమునకు రమ్మని ఆహ్వానించాను. అప్పటినుండి వారు క్రమముగా కుటుంబముతో కలిసి ఆదివారపు ఆరాధనలకు వచ్చి దేవుని వాక్యము వింటున్నారు. అప్పటినుండి ఇప్పటివరకు వారి గృహములో ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరుగలేదని, కుమారుడు ఇప్పుడు ఎంతో సమాధానముగా, సంతోషముగా ఉంటున్నాడని సాక్ష్యమిచ్చారు. దేవునికి స్తోత్రము. దేవుడు తన వాక్కుద్వారా ఆ కుమారుని స్వస్థపరచాడు.

పిల్లలు రక్షింపబడాలని తల్లులు ఎప్పుడూ ప్రార్థన చేస్తూనే ఉంటారు. కొన్నిసార్లు ఉపవాసముండి దేవుని సన్నిధిలో మొఱ్ఱపెడతా. ఎందుకీ ఉపవాసము, కన్నీటి ప్రార్థనతో మందిరములో సమయము గడుపుతున్నారంటే వారి సంతానమును గూర్చిన భారము వారికుంది. పిల్లలు మార్గము తప్పి భ్రష్టులయిపోతారేమో? పాపములో పడి నశిస్తారేమో? అనే చింత వారిని మందిరమునకు నడుపుతుంది. పిల్లల రక్షణార్థము అంగలార్చే తల్లులకు దేవుని వాగ్దానము **'నీ పిల్లలను నేనే రక్షించెదను'** అంటున్నాడు.

కొన్నిసార్లు పిల్లలు మోటార్ సైకిల్ కొనివ్వమని మొండికేస్తారు. బండి కొనిస్తే స్పీడ్‌గా డ్రైవ్‌చేసి ఎక్కడ యాక్సిడెంట్ చేసికుంటారోనని భయపడి కొనివ్వడానికి తల్లిదండ్రులు వెనుకాడుతారు. బండి కొనిపెట్టే స్తోమత ఉన్నా పిల్లలమీద ప్రేమతో కొనివ్వరు.

కొన్నిసార్లు లక్షల రూపాయలు వెచ్చించి పిల్లలను చదివిస్తాము. కాని మనసులో వీడు చదువుతాడా? తిరుగుబోతు అవుతాడా? అనే భయాందోళనలు తల్లిదండ్రులను వేధిస్తాయి. ఏ తల్లిదండ్రులయితే ప్రార్థనలో దేవుని ఆశ్రయిస్తారో, తమ పిల్లల కొరకు దేవుని సన్నిధిలో మొఱ్ఱపెడతారో అట్టివారు భయపడనవసరము లేదు. ప్రార్థన ఆలకించే దేవుడు తప్పకుండ నీ పిల్లలను రక్షించి నీతిమార్గములలో నడిపిస్తాడు. దేవుడు తన రెక్కలతో వారిని కప్పుతాడు. ఏ కీడు వారికి సంభవించదు.

నీ పిల్లలకొరకు నీవుపెట్టే గొప్ప పెట్టుబడి నీవు చేసే ప్రార్థనే. చాలా మంది తల్లిదండ్రులు ఇది చేయరు. ప్రార్థన చేయడమంటే నీ పనులు, బాధ్యతలు వదిలిపెట్టి దేవా అంటూ ఒక మూలకుర్చోవడము కాదు. నీ పిల్లలకు అన్నము వడ్డించినప్పుడు, నీళ్లందించినప్పుడు, తల దువ్వినప్పుడు వారి కొరకు నీ మనసులోనుండి ప్రార్థన పైకి పోతూనే ఉండాలి. వారి బట్టలు ఉతుకుతున్నా, షూస్ పాలిష్ చేస్తున్నా, సాక్స్ తొడుగుతున్నా నీవు వారి కొరకు మౌనముగా ప్రార్థించవచ్చు. నీ ప్రార్థనలు దేవుడు ఆలకించి నీ పిల్లలను ఆయనే రక్షిస్తాడు. ప్రార్థన చేయకుంటే కీడు పొంచి ఉంటుంది. నీ బిడ్డలను మ్రింగాలని మరణము కిటికీలోనుండి తొంగి చూస్తుంది. నీవు ప్రార్థన చేయకుండా నిద్రిస్తే మరణము నీ బిడ్డలను కబళిస్తుంది. ప్రమాదముతో నిండిన ఈ లోకములో నీ బిడ్డలకొరకు నీవు చేసే గొప్ప యజ్ఞము ప్రార్థనే. నీ బిడ్డలకొరకు ఉపవాసముండి ప్రార్థిస్తే తప్పకుండ గొప్పవారవుతారు.

వారు ఇంటర్మీడియట్ చదివే 16 సంవత్సరాల యౌవనబిడ్డను తల్లిదండ్రులు ప్రార్థనకొరకు తెచ్చారు. బిడ్డ చూడటానికి చాలా అందంగా ఉంది. కాని ఆమెలో ఎటువంటి చలనము లేకుండా బొమ్మలా నిలబడింది. మాట్లాడిస్తే మాట్లాడటము లేదు. ఏమయిందని తల్లిదండ్రులనడిగాను. రెండు రోజుల క్రితము జ్వరము వస్తే డాక్టర్ దగ్గరకు తీసుకు వెళితే ఏవో మందులు ఇచ్చాడట. అవి వాడగానే బిడ్డ నరాలు పనిచేయకుండా స్తంభించిపోయిందని చెప్పారు. కీడు ఎప్పుడూ ఆహ్వానమందించి నీ ఇంటికి రాదు. నీవనుకొనని గడియలో హఠాత్తుగా కీడు సంభవిస్తుంది. ప్రమాదము ముంచుకొస్తుంది. ఇలాంటి కీడులనుండి నీ పిల్లలు రక్షింపబడాలంటే అతి శ్రేష్ఠమైన మార్గము ప్రార్థనే.

కొంత మందిని దేవుడు దీవిస్తాడు. కాని వారు సుఖాసక్తులయి కడుపునిండా తిని హాయిగా నిద్రపోతారు. ఉదయకాలము లేచి ప్రార్థన చేయరు. అట్టి గృహాలలో ఆకస్మికముగా కీడు కలుగుతుంది. అందుకే యేసు ప్రభువు - మీరు శోధనలో ప్రవేశించకుండునట్లు మెలకువ కలిగి ప్రార్థించమని నేర్పించాడు. శోధనలో పడిన తరువాత బాధపడటము కాదు గాని ముందే ప్రార్థన చేయాలి. కొంతమంది తల్లిదండ్రులు తమ పిల్లలను చూచి గర్విస్తారు. మీ సంపాదనతో పిల్లలను ప్రయోజకులను చేస్తామని అనుకుంటున్నారా? నీ స్వశక్తితో నీవేమీ సాధించలేవు. దేవుని ఆశ్రయించు. దేవుని తట్టు నీ చేతులెత్తి మోకాళ్లని ప్రార్థించు. వారి రక్షణార్థము కన్నీరు కార్చు. యెరూషలేము కుమార్తెలారా, మీరు నా నిమిత్తము ఏడ్వకుడి, మీ నిమిత్తము మీ పిల్లల నిమిత్తము ఏడ్వమని యేసు ప్రభువు చెప్పాడు. ఒకరోజు నీ ప్రార్థనలు తప్పకుండా ఫలిస్తాయి. 'నీ తల ఎత్తువాడు' తప్పకుండా నీ పిల్లలను రక్షిస్తాడు. ఒకవేళ నీ పిల్లలు మోటు ప్రవర్తన కలిగియున్నారేమో, చెడు అలవాట్లకు బానిసగా అయిపోయారేమో? విసుకక నీవు నిత్యము ప్రార్థన చేస్తే అట్టి కుమారుడినే దేవుడు గొప్ప దైవజనుడిగా మార్చివేస్తాడు. భూజనులందరు దేవుడు నీకు తోడున్నాడని తెలిసికొని దేవుని మహిమపరచునట్లు దేవుడు నిన్ను హెచ్చిస్తాడు.



**డా.జాయ్ చెరియన్**
**యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్**
రాం నగర్, (హైద్రాబాద్)

కొన్నిసార్లు తల్లిదండ్రుల దోషము పిల్లలమీదకు వస్తుంది. కాని ఎప్పుడయితే పశ్చాత్తాపముతో తప్పు ఒప్పుకొని పాపము విడిచి ప్రార్థన చేస్తారో కనికరముగల దేవుడు శాపమును ఆశీర్వాదముగా మార్చి నీ పిల్లలను రక్షిస్తాడు. మాట వినని మొండి పిల్లలు కూడ తల్లి ప్రార్థనద్వారా మహా భక్తులుగా మారిపోతాడు. అందుకు నేనే సాక్షిని. నా రక్షణార్థము నా తల్లి ఎల్లప్పుడూ కన్నీటితో ప్రార్థన చేసేది. దేవుడు లేడని చెప్పే నేను రక్షింపబడాలని ప్రార్థించింది. కాని దేవుడు రక్షణతో పాటు నన్నొక దేవుని సేవకురాలిగా మార్చివేశాడు. దేవునికి స్తోత్రము! 'నీ పిల్లలను నేను రక్షించెదను' వాగ్దానము ఎత్తిపట్టి ప్రార్థించండి. మాట తప్పని దేవుడు తప్పకుండ మన పిల్లలను రక్షిస్తాడు.

# 11. ఏదియు మీకెంతమాత్రమును హానిచేయదు

- లూకా 10:19

"ఇదిగో పాములను తేళ్లను త్రొక్కుటకును శత్రువు బలమంతటిమీదను మీకు అధికారము అనుగ్రహించియున్నాను; ఏదియు మీకెంతమాత్రమును హానిచేయదు." - లూకా 10:19

"ఏదియు మీ కెంతమాత్రమును హానిచేయదు" అనే ఈ వాగ్దానమును నేను ప్రతిరోజు ఎత్తిపట్టి ప్రార్థిస్తాను. ఏదైనా కీడు సంభవిస్తుందనే భయము నీలో ఉంటే, ఎవరైనా శత్రువులు నీకు హాని చేస్తారనే ఆందోళన ఉండేవారికి దేవుడే అభయమిస్తున్నాడు. శత్రుబలమంతటిమీదను మీకు అధికారమిచ్చియున్నాను ఏదియు మీకెంత మాత్రము హానిచేయదు. మీ తలవెంద్రుకలన్నియు లెక్కింపబడియున్నవి కనుక మీరు భయపడకుడి అని ప్రభువే సెలవిస్తున్నాడు. మన తలలో ఎన్ని వెంద్రుకలు ఉన్నాయో మనకు తెలియదు కాని ప్రభువుకు తెలుసు. ఆయన సెలవు లేకుండా నీ తలవెంద్రుకలలో ఒకటైనను నేలరాలకుండ, ఏ హాని నీకు సంభవించకుండ ఆయన నిన్ను కాపాడగలడు.

నీ వాకిట్లో ఎవరో మంత్రించిన నిమ్మకాయలు పెట్టారు, నీకేదో కీడు జరుగుతుందని భయపడుతున్నావా? భయపడకు! ప్రార్థనలో దేవుని ఆశ్రయించు. ఆయనయందు విశ్వాసముంచు. ఆయన సెలవు లేకుండా నీ జీవితములో ఏదీ సంభవించదు. కొంత మంది పేరుకే విశ్వాసులు. వారి హృదయమంతా అనుమానము, పిరికితనముతో, అవిశ్వాసముతో ఎదుర్కొనే శక్తిలేక గాలి తీసేసిన బంతిలాగా శక్తి హీనులుగా మారిపోతారు. అట్టివారివలన దేవుని నామమునకు అవమానము కలుగుతుంది. కనుక ప్రార్థన చేసి విశ్వాసము పొందాలి.

దేవుని నామములు, వాగ్దానములు సాతానును ఎదిరించే ఆయుధములు. దేవుని నామములు వాగ్దానములు ధ్యానిస్తూ ఇంకా దేవుని శక్తిని అనుమానిస్తున్నావా? కొందరు మాటిమాటికి ఇల్లు మారుస్తారు. ఎందుకంటే వాస్తు బాగోలేదని అంటారు. మీరు వాస్తును నమ్మే బదును క్రీస్తును నమ్మండి. ఏదియు మీకెంత మాత్రము హానిచేయదు. అపొస్తలుడైన పౌలు భక్తుడు అన్యజనులమధ్యలో సువార్త ప్రకటించడానికి భయపడుతున్నప్పుడు దేవుని మాట అతనికి వచ్చింది. పౌలు ధైర్యముగా దేవుని వాక్యము బోధించాడు.

"రాత్రివేళ దర్శనమందు ప్రభువు - నీవు భయపడక మాటలాడుము, మౌనముగా ఉండకుము. నేను నీకు తోడైయున్నాను, నీకు హాని చేయుటకు నీమీదికి ఎవడును రాడు;" - అపొ.కా. 18:9,10

కొన్నిసార్లు మనము దినదినము అభివృద్ధి పొందుతూ ఉంటే బంధువులకు, స్నేహితులకు అసూయ కలుగవచ్చు. వారు నిన్ను ఆహ్వానించినప్పుడు వారి గృహాలకు నీవు ప్రేమతోనే వెళతావు. కాని వారు అసూయతో నీ ఆహారములో హానికరమైనదేదైనా కలిపినా, మరణకరమైనది మీకిచ్చినా మీరు ప్రార్థన చేసి ఆహారము తీసికుంటే మీకేహాని సంభవించదు. ఎందుకంటే మీరు ప్రార్థన చేసినప్పుడు దేవుడు దానిని పవిత్రపరుస్తాడు.

"మరణకరమైనదేది త్రాగినను అది వారికి హానిచేయదు." - మార్కు 16:18

ఆహారము ముందుకు రాగానే దేవుని స్తుతించి ప్రార్థన చేసి పుచ్చుకుంటే ఆ ఆహారము పవిత్రమవుతుంది. కావున ఎవరో ఏదో హాని చేస్తారనే భయాందోళనలు వీడి ప్రార్థనలో దేవుని వాగ్దానములు ఎత్తిపట్టి ప్రార్థించినప్పుడు ఏదియు మీకెంత మాత్రమును హానిచేయదు.

**శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం బాప్టిస్ట్ సంఘాల్లో వివాదాలు?!** (సెప్టెంబర్ నుంచి సంఘ చిత్రాలతోబాటు పెద్దల అభిప్రాయాలు)


Living Word Theological College

"Living Word Theological College seeks to train and develop passionate servants of Jesus Christ to accomplish the Great Commission"

- Bishop Dhanraj Kota, Chairman, LWT College.



**LIVING WORD Theological College**

Netajinagar, Sainikpuri, Kapra, Hyderabad

**Offers**

Bachelor of Theology
2 Years Residential Course

**Qualifications**

Born Again & Inter Pass

**Contact for**

Application & Prospectus

# 101, YMCA Complex,
Sarojini Devi Road,
Secunderabad - 500 003
Ph : 040 27804433
njmoffice@gmail.com


Director : Rev.Dr.Dhanraj Kota
9849272313

PARTNERING WITH YOU IN PURSUING YOUR CALL









# GOOD NEWS

**For those who wants to study MBBS (MD) in Abroad**

**Course :** 6 Years

**University tuition fees :** ₹ 18 Lakhs
(can be paid on installments)

**Consultancy Service charge ₹ 50,000 only**

Admission Letters, Visa, Medical, Embassy, Ministry of external affairs, Documentation works and Flight ticket : ₹ 1,00,000

*Please contact for immediate Admission and more details :*

**M.Joshua & Danielson**
+91 9866 060 731, 7680866877

**New Hope Educational Consultancy**

**Address : Deepthisree Nagar, Madinaguda, Hyderabad.**






*Grant thee according to thine own heart, and fulfill all thy counsel. Ps. 20:4*

# NGO CONSULTENCY

Under the Amen Society Patron (NGO)

-: OUR SERVICES / DOCUMENTATIONS :-

1. Society, Association, Federation, Foundation, Trust.
2. PAN, 12A, 80G & FCRA Applications.
3. Web Creations & Renewals.
4. Society Renewals & Amendment Procedures.
5. Accounts & Audit, IT Returns File Undertaken.
6. Church & Pastors necessities.
7. Minutes Register Work, Annual Reporting.
8. General Documents.

Advt.

Contact: Rev. P. Prabhudas B.A. B.D
Email: prabhudasp2@yahoo.com

PRAISE THE LORD
Cell: 9494026841



**ప్రశ్నలు**

1) 'తప్పిపోయిన కుమారుడు' ఉపమానములో ఇద్దరు కుమారులుగలరు (లూకా 15:11) "నూతన నిబంధన" పెద్ద కుమారుడు ఎవరు? చిన్న కుమారుడు ఎవరు?

2) దావీదు మహారాజు తల్లి పేరేమి? "పాత నిబంధన"

మీ జవాబులకు గడువు : సెప్టెంబర్ 5వ, తేదీ వరకు

ఖచ్చితమైన జవాబులకు బహుమతి 500/- రూ.లు 'క్రైస్తవనాడు' ద్వారా చెల్లింపబడును



ప్రశ్నోత్తరుడు : **డా.జాన్ దేవదాస్,** హైదరాబాద్

జవాబులు ఎక్కువమంది చెబితే చీట్లువేసి వారిలో ఇద్దరిని ఎన్నికచేసి, ఆ వివరాలు సెప్టెంబర్ 16-30 'క్రైస్తవనాడు'లో ప్రచురిస్తాం.. బహుమతులు పంపిస్తాం! దేవుని వాక్యం యెడల అనేకులకు ఆసక్తి కలిగించి పురిగొల్పాలన్న డా.జాన్ దేవదాస్‌గారి ఆలోచనబట్టి రూపుదిద్దుకున్న ఈ కార్యక్రమ కొనసాగింపుపై మీ అభిప్రాయాలనూ ఆహ్వానిస్తున్నాం - బ్రదర్ వై.కనకరాజు (హోలీ బైబిసిస్ట్).



Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 13 - 237, Ambedkar Nagar, Old Police Station Center, Nr.TIC Point, Arilova, Visakhapatnam - 530 040, Andhra Pradesh State, INDIA. Ph : 9346960601,9866113513. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at JC Printers, Ambedkar Nagar, Arilova, Visakhapatnam - 40.